## మల్లన్న సన్నిధికి భారీగా తరలివచ్చిన భక్తజనం



**కొమురవెల్లి, జూన్ 2, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి సన్నిధికి అదివారం భక్తులు భారీగా తరలిరావడంతో అలయం కిటకిటలాడింది. స్వామి వారి దర్శనానికి 15 వేలకుపైగా భక్తులు తరలివచ్చారని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలతెత్తకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు అలయ ఈవో బాలాజీ తెలిపారు. భక్తులు స్వామి వారికి నిత్య కళ్యాణం, పట్నాలు వేసి బోనాలు, తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అక్క ఎల్లమ్మకు బోనాలు, పట్నాలు వేసి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో అలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఏఈవోలు గంగ శ్రీనివాస్, బుద్ధి శ్రీనివాస్, అలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు తదితరులు



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

## కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా ముత్తంగి భూదయ్య

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), జూన్ 2, ప్రభాతవార్త:**

అక్బర్‌పేట భంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షుడిగా ముత్తంగి భూదయ్య(చాకలి భూమయ్య)ను దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదివారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మండల ఉపాధ్యాక్షుడి బాధ్యతను అప్పంగించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నా వంతుగా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ కార్యకర్తను కలుపుకొని పని చేస్తానన్నారు. భుదయ్యను పలువురు నేతలు అభినందనలు తెలిపారు. వీరి వెంట దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్, ప్రధాన కార్యదర్శి బాలగౌడ్, నాయకులు గుండా శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, పాతూరి శ్రీనివాస్‌గౌడ్, బొమ్మెర శ్రీధర్, రవీందర్ రెడ్డి, బాల్తే వెంకటేషం, మహిళ అధ్యక్షురాలు సుమలత, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు యాదవరెడ్డి, తదితరులు ఉన్నారు.



జాతీయ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ బాలస్వామి

## అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

### -జిల్లా ఎస్పీ బాలస్వామి

**సంగారెడ్డిబ్యూరో, జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పతాకావిష్కరణ సందర్భంగా ఆదివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ బాలస్వావి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నేటితో పదేళ్ల పూర్తి చేసుందని, రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని ఆయన కోరారు. అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది తమ వంతు బాధ్యతగా ప్రజా రక్షణే కర్తవ్యంగా ప్రజల సేవయే ధ్యేయంగా పనిచేస్తూ తెలంగాణ పోలీసు సేవలను ప్రజలకు అందించి తెలంగాణ పోలీసులకు, జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు వచ్చేవిధంగా పని చేయాలన్నారు. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డీఎస్పీ సైదులు, కొల్చారం ఎస్ఐ గౌస్, తూప్రాన్ ఏఎస్ఐ మల్లప్ప, అల్లాదుర్గ్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్, ఏఆర్ఎస్ఐ అశోక్, ఏఆర్‌హెచ్‌సీలు యండి. షాహెద్ అలీ, యండి. ఫసీయుద్దీన్‌లకు ఎస్పీ బాలస్వామి చేతుల మీదుగా సేవా పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ రాజేష్, ఎస్‌బీ సీఐ సందీప్‌రెడ్డి, ఆర్ నాగేశ్వరరావు, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ సిబ్బంది, డీసీఆర్‌బీ సిబ్బంది, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సంగారెడ్డి బ్యూరో, జూన్2 ప్రభాతవార్త:**

మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు పోలీసుల గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘనస్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటాలలో అమరులైన వారందరినీ స్మరించుకుంటూ తన ప్రసంగంలో కలెక్టర్ వివరించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ బాలస్వామి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ మహేందర్‌రెడ్డి, డీఎస్పీ రాజేష్, ఆర్డీవో రమాదేవి, డీఆర్‌వో పద్మశ్రీ, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్ రాహుల్ రాజ్, ఇతరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్నిపురస్కరించుకొని తెలంగాణ సాధించిన ఘనతను నలుదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించుకుంటున్నందుకు సంతోషిస్తున్నానని పేర్కొన్నారు. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ పదో వసంతంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచాలని కోరుతూ నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రజలకు చైతన్యపరచడంలో తమ వంతు సహకారం అందిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడి ప్రతినధులకు మరోసా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆటాపాటలతో అలరించారు.

**విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నుల అందజేత...**

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కలెక్టర్ రాహుల్ రాజ్ నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి ఉన్నత స్థానంలో నిలిచారని, ప్రభుత్వం పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయల కల్పన పనులు చేపట్టామన్నారు. జిల్లా అంతటా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి బడిలో చదివే పిల్లల తల్లుల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ప్రభుత్వం చేపట్టనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్



విజేతగా నిలిచిన ఎంఎస్ చాంపియన్స్ జట్టు

### అబ్దుల్ కలాం మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

## విజేతగా ఎంఎస్ చాంపియన్స్

**పటాన్‌చెరు, జూన్ 2, ప్రభాతవార్త:** కేబీఎన్ యంగ్ స్టార్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 4వ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఈ క్రికెట్ పోటీల్లో మొత్తం 32 జట్లు పాల్గొన్నాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పటాన్‌చెరు పట్టణానికి చెందిన ఎంఎస్ చాంపియన్స్ జట్టు ఇస్నాపూర్ ప్రాంతానికి చెందిన వరాలు స్పార్టన్స్ జట్టుపై విజయం సాధించి విన్నర్ జట్టుగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. దీంతో వరాలు స్పార్టన్స్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ పోటీల్లో విన్నర్ జట్టుకు రూ.55,555, రన్నర్ జట్టుకు రూ.33,333 నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందజేశారు. క్రికెట్ టోర్నమెంటు ముగింపు కార్యక్రమానికి మహ్మద్ లియాఖత్ అలీ, ఫహీం ఇక్బాల్, మోయిజ్ ఉర్ రహ్మాన్, హనుమంత్ రెడ్డి, మనవ్వర్ హుస్సేన్‌లు పాల్గొని విజేతలకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు వజాహత్ అలీ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలకు చేరువగా సహకార బ్యాంకు సేవలు

### డిసిసిబి అసిస్టెంట్ మెనేజర్ అఖిల్



సహకార బచ్‌పన్‌భరోసా డిపాజిట్‌పథకం పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, జూన్ 2,ప్రభాతవార్త:** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సేవలను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ అసిస్టెంట్ మేనేజర్ అఖిల్ తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలో డీసీసీబి బ్యాంకు ముందు పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఇంటింటికి డీసీసీబీ బ్యాంకు డిపాజిట్ సేకరణ మహోత్సవాలలో భాగంగా సహకార బచ్‌పన్ భరోసా పథకం గోడ పత్రికను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ డీసీసీబి బ్యాంక్‌లో కాల పరిమితి డిపాజిట్లు చేసి పిల్లల భవిష్యత్తుకు తల్లితండ్రులు బాటలు వేయాలన్నారు. 10 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు సహకార బచ్చన్ పథకంలో చేరితే వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. డీసీసీబిలో ప్రతి ఒక్కరు డిపాజిట్లు చేయాలని, అన్ని బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ డీసీసీబిలోనే వస్తుందన్నారు. అతి తక్కువ వడ్డీకే పంట, బంగారు, వ్యాపార రుణాలను, రైతులు, చిన్నతరహా పరిశ్రమలు,గృహ, విద,డ్వాక్రా సంఘాలకు అందచేస్తుందని తెలిపారు. ఆన్‌లైన్ సేవలు సైతం అందుబాటులో ఉన్నాయని,ఈ అవకాశాన్ని ప్రజలు,రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.కార్యక్రమంలో చిన్నశంకరంపేట సొసైటి చైర్మన్ అంజిరెడ్డి, జంగరాయి సొసైటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ కొత్త సంగమేశ్వర్, సిబ్బంది ఇస్మాయిల్, సీఈవోలు క్రిష్ణ, బాలక్రిష్ణ,పాష, రమేష్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి శిక్షణ శిబిరం భవిష్యత్తుకు ఎంతో ఉపయోగం

### -లెఫ్టినెంట్ కల్నల్ మధుసూదన్‌రావు




మాట్లాడుతున్న లెఫ్టినెంట్ కల్నల్ మధుసూదన్‌రావు

**గజ్వేల్, జూన్ 2 (ప్రభాతవార్త):** పట్టణంలోని బాలుర హబ్‌లో ఆదివారం సంగారెడ్డి బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎన్‌సిసి సంయుక్త శిక్షణా శిబిరంలో నిర్వహణ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఏ.మధుసూదన్‌రావు ప్రారంభ ప్రసంగాన్ని అందించారు. ఈ ప్రసంగంలో కాడెట్‌లకు ఎన్‌సిసి క్యాంపులో రోజు వారీగా జరిగే శిక్షణలను, వాటి ప్రధాన్యతను వివరించారు. ఈ శిక్షణ శిబిరం తప్పకుండా తమ స్వీయ క్రమశిక్షణకి మరియు భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ శిక్షణ శిబిరంలో భాగంగా 50 మంది కాడెట్‌లు సిద్దిపేట జిల్లా రాజగోపాల్‌పేట ఫైరింగ్ రేంజ్ వద్ద ఫైరింగ్ శిక్షణ తీసుకోనున్నట్లు ఎన్‌సిసి అధికారి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ అధికారి భవాని పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న 'తెలంగాణ'

**జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ అన్ని రంగాల్లో దశ దిశల వెలుగు విరజిమ్ముత్తు దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని.. తెలంగాణ అనేది ఒక భౌగోళిక స్వరూపం మాత్రమే కాదని ఒక అస్తిత్వ పోరాటానికి రూపమని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకుల్లో భాగంగా కలెక్టరేట్‌లో అదివారం జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ సుదీర్ఘమైన చరిత్ర కలిగిన తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ కోసం అనేక పోరాటాలు చేస్తూ భారతదేశ స్వాతంత్ర్యానంతరం హైదారాబాద్ రాష్ట్రంగా అంతర్భాగమై ప్రజాస్వామ్య పాలనను నెలకొల్పుకున్నారని తెలిపారు.ఉవ్వెత్తిన ఎగిసిన ఉద్యమ పోరాటం దేశానికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను తెలిపిందన్నారు. తెలంగాణ ఆవశ్యకతను ఉద్యమకారులు పల్లె పల్లెన వివరిస్తూ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సిద్దిపేట జిల్లా ప్రజల చాలా పాత్ర చాల ముఖ్యమైందన్నారు. సిద్దిపేట కవులకు, మేధావులకు నిలయమని..జిల్లాలో సాంస్కృతిక సాహిత్య చైతన్యం అధికంగా ఉంటుంద్నారు. సిద్దిపేట ప్రజలు తొలి మలి దశ ఉద్యమాల్లో నాయకత్వం వహించి అనేక పోరాటాల్లో ముందు నిలిచి తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన భూమిక పోషించానరని గుర్తు చేశారు. ఆరు దశాబ్దాల ప్రజల కల సాకారమై నేడు స్వేచ్ఛ తెలంగాణలో జీవిస్తున్నామన్నారు. రాబోయే వర్షాకాలంలో వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఏర్పడి 10 ఏళ్ల పూర్తి చేసుకొని 11వ ఏట అడుగుపెడుత్ను సందర్భంగా ఉద్యమకారులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు పోలీసు గౌరవ వందనం స్వీకరించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిఘంటువులు, నోట్‌బుక్స్, పెన్నులను అందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డి, సీపీ డా॥అనురాధ, వివిధశాఖల జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో జాతీయ జెండాను అవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న కలెక్టర్, సీపీ తదితరులు

## ప్రాణాలు తీస్తున్న భూ తగదాలు

**జహీరాబాద్, జూన్ 2 ప్రభాతవార్త:** భూ తగదాల విషయంలో బయటి వ్యక్తులు, ప్రజలను బెదిరింపులకు గురిచేస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని జహీరాబాద్ సర్కిల్ ఇన్స్‌పెక్టరు ఆర్.రవి తెలిపారు. ఆదివారం జహీరాబాద్‌లో నిర్వహించిన ఎస్‌ఐల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ వివాదాల విషయంలో ఇంటి స్థలాల విషయంలో ఎవరైనా బయటివ్యక్తులు లేక గ్యాంగ్‌లు జహీరాబాద్, చుట్టపక్కల గ్రామాలు కోహీర్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాల్లో గ్యాంగులు ఏర్పడి వ్యవసాయ భూములు, ఇంటి స్థలాలు, భూ క్రయ విక్రయల విషయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడుతూ భూముల తగదాల విషయంలో రియల్ వ్యాపారులు సెటిల్‌మెంట్లు, ప్రజల ధన ప్రాణ మాన, సుఖశాంతులకు భంగం కలిగించినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసకుంటామని ఆయన అన్నారు. పోలీస్‌స్టేషన్‌లో దాదాపు వచ్చే కేసులన్నీ భూ వివాదాలకు సంబంధించినవే ఉంటున్నాయని పోలీసులు పరిష్కరించేందుకే ఉన్నారని అన్నారు. ఆమాయక ప్రజలను మభ్యపెడితే పోలీసులను ఆశ్రయించాలని వారన్నారు. భూ తగదాలు కేసులన్నీ సివిల్ కోర్టులో పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జహీరాబాద్ టౌన్ సర్కిల్ ఎస్.ఐ.లు లక్ష్మారెడ్డి, ప్రసాద్, కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐలతో సమావేశం నిర్వహిస్తున్న సిఐ రవి



అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని, నిందితుడిని చూపుతున్న పోలీసులు

## అక్రమంగా తరలుతున్న రేషన్ బియ్యం పట్టివేత

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), జూన్ 2, ప్రభాతవార్త:**

అక్రమంగా 130 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని డిసియం వాహనంలో తరలిస్తుండగా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు, భూంపల్లి పోలీస్ సిబ్బంది అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి గ్రామ శివారులో ఆదివారం పట్టుకోవాడం జరిగింది. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ వంగ్గా నరేష్ ధర్మరం, కేసన్నగారి నరేష్‌రెడ్డి ఎన్సాన్‌పల్లి నింధితులు ఇద్దరు కలసి ఆయా ప్రాంతాల్లో తక్కువ ధరకు ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముదామని వెళ్ళుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు, భూంపల్లి పోలీస్ సిబ్బంది కలసి అక్రమంగా తరలిస్తున్న 130 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని, వాహనాన్ని పట్టుకోవాడం జరిగిందన్నారు. ఇట్టి దుండగులపై భూంపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కి తరలించడం జరిగిందన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలోని ఎక్కడైన ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసిన, నిల్వ ఉంచిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నాచగిరి క్షేత్రంలో భక్తుల సందడి



నాచగిరి క్షేత్రంలో బారులుతీరిన భక్తులు

**వర్గల్, జూన్ 2 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి క్షేత్రంలో ఆదివారం భక్తులతో సందడిగా మారింది. పాఠశాలలకు సెలవులు ముగియనుండడంతో జంట నగరాలతోపాటు పరిసర ప్రాంతాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ మాట్లాడుతూ ఆదివారం సుమారుగా 7వేల మంది భక్తుల వరకు స్వామివారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి నిజాభిషేకాలు 26, నిత్యకళ్యాణాలు 5, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు 17 నిర్వహించడం జరిగిందన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన బిఆర్ఎస్ నేత

**పటాన్‌చెరు, జూన్ 2, ప్రభాతవార్త:** అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసుధన్‌రెడ్డి అండగా నిలిచారు. పటాన్‌చెరు పట్టణం చైతన్య నగర్ కాలనీకి చెందిన జీహెచ్ఎంసీ ఉద్యోగి బుడాల్ శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబ పరిస్థితిని గూడెం మధుసుధర్‌రెడ్డి తెలుసుకుని తన వంతు సహాయంగా రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ యొక్క నగదును ఆదివారం బీఆర్ఎస్ ఎస్సీ సెల్ పటాన్‌చెరు అధ్యక్షులు సీనియర్ నాయకులు కోమురగూడెం వెంకటేష్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందచేశారు. పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న అన్నివేళల అండగా ఉంటూ, సహాయ సహకారాలు అందచేస్తానని గూడెం మధుసుధన్‌రెడ్డి పేర్కొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 2 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది వసంతాలు పూర్తి చేసుకుని 11వ వసంతంలోకి అడుగిడుతూ ఉత్సహపూరిత వాతావరణంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని జిల్లా కలెక్టరు క్రాంతి వల్లూరు అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకంక్షలు తెలిపారు. రాష్ట్రావతరణ దశాబ్దిఉత్సవాల సందర్భంగా ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో జాతీయ పతాకావిష్కరణ గావించిన అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరికి అభినందనలు తెలుపుతూ ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి ఆశయాలు, ఆకాంక్షల మేరకు రాష్ట్రాన్ని జిల్లాను అభివృద్ధి పథంలో పయనించుటలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఇటీవల జరిగిన శాసనసభ, లోక్‌సభ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించుటలో అధిక సంఖ్యలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోనుటంలో జిల్లా యంత్రంగానికి సహకరించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు అన్నిస్థాయిల ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు సమీకృత కలెక్టర్‌లోగల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలువేసి వందన సమర్పణ చేసి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. కలెక్టరు కార్యాలయం సముదాయంలో త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను తిలకిచారు.విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాన్ని తిలకించి జ్ఞాపికలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ రూపేష్, ట్రైని ఐఎఎస్ మనోజ్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో కలెక్టరు క్రాంతి వల్లూరు**



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టరు క్రాంతి వల్లూరు

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి

**జహీరాబాద్, జూన్ 2 ప్రభాతవార్త:**

కరెంట్ షాక్‌తో మృతి చెందిన సంఘటన ఆదివారం జహీరాబాద్ మండల పరిధిలోని మధులై, తండాలో జరిగింది. ఇందుకు సంబంధించిన చిరాగ్‌పల్లి ఎస్.ఐ. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మధులై తం డాకు చెందిన హీరాలాల్, తండ్రి బన్సిలాల్(28) మృతి చెందాడు. ఈయన ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేసేవాడు. తన ఇంటిలోని కరెంటు వైర్లు తగలడంతో హీరాలాల్ మృతి చెందాడని ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.

## కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్

**చిక్కడపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఆ శాఖ అదనపు కమిషనర్, సీఈవో తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ సంస్థ డాక్టర్ ఇ.గంగాధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందని, ముఖ్యంగా కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారికి అండగా నిలుస్తున్నామని, వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నమన్నారు. కార్యక్రమంలో ఆ శాఖ జంటనగరాల సంయుక్త కమిషనర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా జాయింట్ కమిషనర్ చతుర్వేది, డిప్యూటీ కమిషనర్లు శ్రీనివాస్‌గౌడ్, రాజేంద్రప్రసాద్, నీలమ్మ, ఏసిల్ పవన్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

నగర కేంద్ర గ్రంథాలయంలో ...



ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ కదిరవన్ పళని కార్యదర్శి పద్మజ

**చిక్కడపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ ఆవరణలో ఆదివారం ఘనంగా జరిగాయి. హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పళని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పద్మజ, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శాగంటి అయోధ్య, బొల్లం మహేందర్, సుఖేష్, వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

### రైల్వే క్వార్టర్స్‌లోని వీర హనుమాన్‌ను దర్శించుకున్న రాఘవయ్య



వీర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మర్రి రాఘవయ్య

**అడ్డగుట్ట, జూన్ 2 ప్రభాతవార్త :** రైల్వే క్వార్టర్స్‌లో ఉన్న శ్రీవీర హనుమాన్ దేవాలయాన్ని దక్షిణ మధ్యరైల్వే ఎంప్లాయిస్ సంఘం ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య దర్శించుకున్నారు. కాంగ్రెస్ ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమానికి రాఘవయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఒయూలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు



అమర వీరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న వైస్ చాన్స్‌లర్, ఐఏఎస్ అధికారి దాన కిషోర్ తధితరులు

**తార్నాక, జూన్ 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా ఘనంగా జరిగాయి. ఇంచార్జి వైస్ చాన్స్‌లర్, సీనియర్ ఐఏఎస్ అధికారి దాన కిషోర్,రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మి నారాయణతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి ఆమర వీరులకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విశ్రాంత ఆర్మీ ఉద్యోగుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా దాన కిషోర్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, ఆకాంక్షలతో ఏర్పడిన తెలంతగాణ రాష్ట్రం సమ్మిళిత వృద్ధి దిశగా ప్రతి ఒక్కరు భాగస్మాములు కావాలని పిలుపు నిచ్చారు. విజయాలను స్మరించుకుంటూనే సవాళ్లను గర్తెరిగి, అభివృద్ధి ఫలాలు నలుమూలాలా అందేలా చూడాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ఓ.యూ కీలక పాత్ర పోశిస్తుందన్నారు. నాణ్మమైన విద్య, ఆవిష్కరణలు, పరిశోధనలను ప్రోత్సహించడం ద్వార సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తోడ్డాటు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మినారాయణ, ప్రొ.రెడ్యానాయక్, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ. అర్జున్ రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి



ఏజాజ్‌బాయికి నియామకపత్రాన్ని అందజేస్తున్న సునీల్‌జాదవ్

**సైఫాబాద్, జూన్ 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటిలను అమలు చేయాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌జాదవ్ డిమాండ్ చేశారు. అమరుల కుటుంబాలకు న్యాయం చేయాలని, కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో పార్టీ హైదరాబాద్ జిల్లా మైనార్టి విభాగం అధ్యక్షుడిగా ఏజాజ్‌బాయిని, మహిళా విభాగం అధ్యక్షురాలిగా అంజుమ్ బేగంను నియమించి, నియామకపత్రాలను అందించిన సందర్భంగా సునీల్‌జాదవ్ మాట్లాడారు. అమరుల కుటుంబాలకు న్యాయం చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తే సహించేది లేదని, పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో తమ పార్టీని మరింతగా బలోపేతం చేసి వచ్చే అన్ని ఎన్నికలు జిహెచ్ఎంసి, స్థానిక సంస్థలు, జెడ్‌పిటిసిలలో పోటి చేస్తామని చెప్పారు. ఏజాజ్‌బాయి మాట్లాడుతూ జంటనగరాల్లో పార్టీ పటిష్టత కోసం కృషి చేసి జిహెచ్ఎంసిపై జెండాను ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మైనార్టి విభాగం అధ్యక్షుడు మహ్మద్ పాషా, నాయకులు షేక్ అబ్దుల్, మహ్మద్ భాషాదాతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి అందరి భాగస్వామ్యంతో అంకిత భావంతో పనిచేద్దాం

## -మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, జూన్ 2 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనించేలా, జిహెచ్ఎంసి అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా అంకితభావంతో పనిచేయాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి పిలుపునిచ్చారు. తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్‌రోస్‌లతో కలిసి పోలీసు వందనం స్వీకరించి అనతరం జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జిహెచ్ఎంసిలో ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని నగర అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని, సమిష్టి కృషితో అంకిత భావంతో పనిచేద్దామన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలుత తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో తమ ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడి అసువులు బాసిన వారందరికి ఈ వేడుకల సందర్భంగా మేయర్ నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అన్ని వర్గాల ప్రజలు ఎగిసిపడి, ఐక్యంగా పోరాటం చేయడం మూలంగా 2014 జూన్ 2న రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎన్‌సి జియాఉద్దిన్, ఈవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి, అదనపు కమిషనర్లు శ్రీవాత్సవ, నళిని, పద్మావతి, గీతారాధిక, సునంద, యాదగిరిరావు, సత్యనారాయణ, సిసిపి రాజేంద్రప్రసాద్ నాయక్, చీఫ్ మెడికల్ అధికారి పద్మజ, చీఫ్ అకౌంట్స్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి భాష, చీఫ్ ఎంటమాలజిస్టు డా.రాంబాబు, ఏసిపి శ్రీనివాస్, సుధర్శన్ రత్నాక్, మమత, శరత్ చంద్రలతో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

**అరవీరుల త్యాగ ఫలితం...తెలంగాణ రాష్ట్రం : ఎండి సుదర్శన్‌రెడ్డి**

ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితంగానే స్వరాష్ట్రం సిద్ధించిందని ఎండి సుదర్శన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జలమండలిలో ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమానికి ఎండి సుదర్శన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు, విద్యార్థుల పాత్ర మరువలేనిది అన్నారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. మన విధులను సమర్ధంగా నిర్వర్తిస్తూ ప్రజలకు మరింత మంచి సేవలు అందించేందుకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్లు ప్రవీణ్‌కుమార్, రవికుమార్ స్వామి, రఘు, సిజిఎం, జిఎంలు పాల్గొన్నారు.



**హెచ్ఎండిఏ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురువేసిన దానకిషోర్**

హెచ్ఎండిఏ ప్రధాన కార్యాలయంలో పదవ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ ఎండి దానకిషోర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషన్ ఆమ్రాపాలితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మనిషిని మంచి మార్గంలో నడిపించేది ఆధ్యాత్మికత : రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్



హనుమాన్ చాలీశా పారాయణ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కే.లక్ష్మణ్

**ముషీరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** మనిషిని మంచి మార్గంలో నడిపించేది ఆధ్యాత్మికత అని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ అన్నారు. శనివారం రాత్రి హనుమాన్ జన్మదినం సందర్భంగా కేశవ్ మెమోరియల్ ప్రాంగణంలో నిర్వహించిన హనుమాన్ చాలీశా పారాయణ కార్యక్రమంలో ఆయన పాల్గొని, హనుమాన్‌కు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలో నీతి, నిజాయితీతో కూడిన పదేళ్ల పాలనతో భారత్‌కు ప్రపంచ ఖ్యాతి లభించిందని పేర్కొన్నారు. రాబోయేరోజుల్లో తిరిగి ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టి, దేశం విశ్వగురువుగా వెలుగొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమ నిర్వాహకులు డి.ఆర్ఎస్.నరేంద్ర మాట్లాడుతూ కేంద్రంలో మరోసారి నరేంద్రమోదీ అధికారంలోకి రావాలనే సంకల్పంతో ఈ హనుమాన్‌చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఆంజనేయస్వామి ఉపాసకులు పాత వెంకట రమణ మధురమైన కంఠంతో హనుమాన్‌చాలీసా గానం చేస్తూ భక్తులతో పాడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణుయాదవ్, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుల డాక్టర్ ఎన్.గౌతంరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సామర్ల వెంకటేశ్వర్లు, ప్రముఖ రచయిత తెలుగు ఉపన్యాసకులు భాస్కరయోగి, బీజేపీ నాయకులు కన్నె రమేష్‌యాదవ్, ఓబీసీ మోర్చా నాయకులు వినోద్‌కుమార్, అనంతలక్ష్మి, భరత్‌గౌడ్, నాయిని బుచ్చిరెడ్డి, ఆంజనేయ సేవా సమితి కార్యవర్గ సభ్యులు అశోక్, సునీల్, శ్రీకాంత్, రాజేందర్, రాజురెడ్డి, శ్రీనివాస్, సాయికిరణ్, అభిషేక్ పాల్గొన్నారు.

# ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

- ఆగి ఉన్న కారును ఢీకొన్న వాటర్ ట్యాంకర్
- సంఘటనా స్థలంలోనే ఇద్దరు దుర్మరణం

**నార్సింగి, జూన్ 2 ప్రభాతవార్త :** ఔటర్ రింగ్ రోడ్డుపై ఆదివారం తెల్లవారు ఝామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ విషాదకర సంఘటనలో ఇద్దరు సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందగా మరో నలుగురు స్వల్ప గాయాలపాలయ్యారు. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం నరపాంతానికి చెందిన రెండు కుటుంబాలు టాటా నెక్సాన్, స్విఫ్ట్ డిజైర్ రెండు కార్లలో హైదరాబాద్ నగరాన్ని చూసేందుకు వచ్చారు. నగరంలోని మహేంద్ర హిల్స్ నుంచి రెండు కార్లలో బయలుదేరి నెక్లెస్ రోడ్డు, మాదాపూర్ ప్రాంతాలలో తిరిగారు. అనంతరం ఎల్‌బి నగర్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపైకి ఎక్కారు. తిరిగి పోలీసు అకాడమి వద్ద రాత్రి 1:40గంటల సమయంలో ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఎగ్జిట్ నెంబర్ 18 వద్ద కిందకు దిగారు. వెనుకాల వచ్చే కారు కనిపించకపోవడంతో వారు వచ్చాక కలిసి వెళ్దామనుకున్నారు. ఇంతలో వెనుకాల నుంచి అతి వేగంగా దూసుకు వచ్చిన వాటర్ ట్యాంకర్ వీరి కారును ఢీకొంది. ఈ సంఘటనలో కారు బయట నిలబడ్డ తరుణ్ కుమార్(19), మనీషా(18)లను ఢీకొంది. ఈ సంఘటనలో వారిద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కారులోని మరో నలుగురు స్వల్పంగా గాయపడ్డారు. తరుణ్ ఇంజనీరింగ్, మనీషా డిగ్రీ చదువుతున్నారు. ఈ దుర్ఘటనకు వాటర్ ట్యాంకర్ డ్రైవర్ మద్యం మత్తులో ఉండటం, అతివేగమే కారణమని బాధితులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు.

**ఔటర్ రింగ్ రోడ్డుపై జాగ్రత్తలు పాటించాలి : హరికృష్ణారెడ్డి**

వేగంగా గమ్య స్థానాలకు చేరుకోవాలన్న సదుద్దేశంతోనే ఔటర్ రింగ్ రోడ్డును ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు తప్పకుండా తగు జాగ్రత్తలు పాటించి తీరాలని నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా వాహనాలు నడిపే వారు మద్యం సేవించకూడదని, విధిగా సీటు బెల్టులు పెట్టుకోవాలని సూచించారు. ద్విచక్రవాహనదారులు, పాదచారులకు అనుమతి నిషేదించడం జరిగిందన్నారు. అతివేగంగా వాహనాలు రాకపోకలు సాగించే ఈ ఔటర్ రింగ్ రోడ్డుపైన ఎవరూ కూడా తమ కార్లు, లారీలు, బస్సులు నిలుప కూడదన్నారు. ఎవరూ లేరని, సైడ్‌కు వాహనాలు నిలిపి మల,మూత్ర విసర్జనలు చేయడం, ఇతరుల కోసం ఆగడం నేరమని హెచ్చరించారు. వాహనాలు ఏదైనా టెక్నికల్ సమస్యలు వచ్చి ఆపాల్సి వస్తే... తగు జాగ్రత్తలు పాటించాలని, ఇండికేటర్స్ వేసుకోవాలని, పార్కింట్ లైట్స్ వేసుకోవాలని, వెంటనే ఔటర్ రింగ్ రోడ్డు కంట్రోల్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. ఇలా ఔటర్‌పై వాహనాలు ఆపితే ప్రమాదాలు జరిగే అవకాశాలే అధికంగా ఉన్నాయన్నారు. వాహనాలు నిలుపడం వల్లనే వెనుకాల నుంచి వేగంగా దూసుకు వచ్చి ఢీకొట్టడం వల్లనే వందలాది మంది ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు విధిగా తగు జాగ్రత్తలు పాటించి, పోలీసుల సూచనలు విధిగా పాటించి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరాలని నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి సూచించారు.



తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమి వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై ఇద్దరి దుర్మరణంకు కారణమైన వాటర్ ట్యాంక్ ఇదే.

## అత్యంత వైభవంగా శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాలు

### -అధ్యక్షుడు గాజుల అంజయ్య



సమావేశంలో పాల్గొన్న భాగ్యనగర్ శ్రీ మహంకాళీ జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ప్రతినిధులు

**చార్మినార్,జూన్ 2 ప్రభాతవార్త :** భాగ్యనగర్ శ్రీ మహంకాళీ జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి ఆధ్వర్యంలో ఈ ఏడాది ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని కమిటి అధ్యక్షులు గాజుల అంజయ్య వెల్లడించారు.ఆషాడ మాసం బోనాలజాతర ఉత్సవాలు జూలై నెల 7వ తేదీన గోల్కొండ అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలతో ప్రారంభం కానున్నాయని తెలిపారు.బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా అమ్మవార్లకు బంగారు బోనం,ఒడి బియ్యం సమర్పించనున్నామని ఆయన తెలియజేశారు.పాతనగరంలో బోనాల జాతర ఉత్సవాలు అన్ని దేవాలయాల్లో జూలై నెల 19వ తేదీన ప్రారంభం కానున్నయని ఆయన తెలిపారు.జూలై నెల 28వ తేదీన పాతబస్తీలోని అన్ని దేవాలయాలలో భక్తులు అమ్మవార్లకు బోనాలు సమర్పించనున్నారని,29వ తేదీన పాతబస్తీ ప్రధాన వీధుల్లో సామూహిక ఘటాల ఊరేగింపు అత్యంత వైభవంటగా జరుగుతుందని ఆయన వెల్లడించారు.బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా సప్తమాతృకలకు సప్త బంగారు బోనాలు బోనాల కార్యక్రమంలో భాగంగా నగరంలోని ప్రముఖ దేవాలయాలతో పాటు విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారికి కూడ బంగారు బోనం సమర్పించనున్నామని ఆయన తెలియజేశారు.కాగా భాగ్యనగర్ శ్రీ మహంకాళీ జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షులుగా ఎన్నికైన గాజుల అంజయ్యను పాతబస్తీలోని పలు దేవాలయాల కమిటి ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ శ్రీ మహంకాళీ జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ప్రతినిధులు రాకేష్ తివారీ,మధూధన్ గౌడ్,మధుసూధన్ యాదవ్,అనంతజోజు హంస రాజు,రాజేష్,కెవిఎస్ ఆనందరావు,ప్యారసాని వెంకటేష్‌లు పాల్గొన్నారు.



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా తెలంగాణ భవనంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## ఉప్పల్‌లో వైద్యుల నిర్లక్ష్యం...నవజాత శిశువు మృతి

**ఉప్పల్, జూన్ 2 ప్రభాతవార్త :** ఉప్పల్ ఆరోగ్య కేంద్రంలో వైద్యులు నిర్లక్ష్యం కారణంగా నవజాత శిశువు మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకానగర్‌కు చెందిన మమతకు పురిటినొప్పులు రావడంతో డెలివరీ కోసం శనివారం ఉదయం 4 గంటల సమయంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చింది. ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడంతో స్టాఫ్ నర్సు డెలివరీ చేసినట్లు మమత తెలిపింది.చిన్నారి ఆరోగ్యంగానే ఉన్నాడని, నర్సు సైతం కట్నం ఇవ్వాలని తన వద్ద నుంచి రూ.1500 వసూలు చేసినట్లు ఆమె పేర్కొంది. అనంతరం చిన్నారికి పాప ఊపిరి తీసుకునేందుకు ఇబ్బంది రావడంతో నర్సు వద్దకు తీసుకెళ్లగా వెంటనే నిలోఫర్ తీసుకెళ్లమని సలహా ఇచ్చినట్లు తెలిపారు. దీంతో 108కు సమాచారం ఇవ్వడంతో గంట వరకు తాము రాలేమని చెప్పారని, ఆసుపత్రిలో అంబులెన్స్ కూడా లేదని తెలిపారు. ప్రైవేటు వాహనంలో నిలోఫర్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు చెప్పారని ఆమె తెలిపారు. చిన్నారికి అక్సిజన్ పెట్టి ఉంటే బతికేదని, అంబులెన్స్‌లో తీసుకుని రావడం తెలియదా అని వైద్యులు ప్రశ్నించినట్లు ఆమె పేర్కొంది. పాప మృతదేహాన్ని ఉదయం ఆసుపత్రికి తీసుకుని వచ్చి ఆసుపత్రి ముందు ఆందోళన నిర్వహించారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తమ చిన్నారి మృతి చెందిదని చిన్నారి తల్లి మమత ఆరోపించింది. దీనిపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఒయో లాడ్జీలో యువకుడు ఆత్మహత్య

**హైదరాబాద్, జూన్ 2 ప్రభాతవార్త :** కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహరాజా క్లాసిక్ ఓయో హోటల్లో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం. పాత బస్తీకి చెందిన రాహుల్(25) కాచిగూడ ఒయో హోటల్‌కు రాత్రి వచ్చాడు. గంటల సమయం అవుతున్నా అతను తలుపులు తీయకపోవడంతో అనుమానంతో హోటల్ సిబ్బంది కిటికిలోంచి చూడగా అతను ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. దీంతో సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని ఫ్యాన్ నుంచి తొలగించారు. అనంతరం మృత దేహాన్ని ఉస్మానియా మార్చురికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు, రేపు ఉచిత ఆయుర్వేద శిబిరం

**హైదరాబాద్, జూన్ 02, ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్య శ్రేయస్సుకై నేడు, రేపు రెండు రోజుల పాటు లింగంపల్లి ప్రాంతంలో ఉచిత ఆయుర్వేద సిబిరం నిర్వహించనున్నట్లు ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీనివాస గుప్తా ఆదివారం తెలిపారు. లింగంపల్లి రాఘవేంద్ర స్వామి ఆలయ సమీపంలో న్యూ లైఫ్ ఆయుర్వేదిక్ ఆయిల్ థెరపీ సెంటర్లో జూన్ 3,4 తేదీలలో ఈ ఉచిత సిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఆయన మాట్లాడుతూ, ఈ ఉచిత వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన ఆయిల్ థెరపిస్ట్ డాక్టర్లున్నారనీ, వారి పర్యవేక్షణలో తగు వైద్య పరిక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 9:00 గంటల నుంచీ, మధ్యాహ్నం 1:00 గంట వరకూ జరగనున్న ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రజలందరూ వచ్చి, తమ ఆరోగ్యాన్ని సురక్షితం చేసుకోవాలని కోరారు.

## దళితులకు రాజ్యాధికారం ద్వారానే అభివృద్ధి




సమావేశంలో మాట్లాడుతున్న వడ్డమూరి కృష్ణస్వరూప్

**సైఫాబాద్, జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పదేళ్ళు గడిచినా దళితుల బ్రతుకుల్లో ఏలాంటి మార్పు రాలేదని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అయిన సందర్భంగా పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్ళు అయినప్పటికి దళితులు జీవితాల్లో వెలుగులు లేవని, జీవన ప్రమాణాలు మెరుగుపడలేదని, ఇంకా అణిచివేత, దోపడీకి గురవుతున్నారని, దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తుంగలో తొక్కిందని ఆరోపించారు. ప్రస్తుతం పాలకులు మారారే తప్పా దళితులు, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి చెందలేదన్నారు. దళితులకు తెలంగాణ రాష్ట్ర ఫలాలు దక్కాలంటే రాజ్యాధికారం ద్వారానే సాధ్యమని ఇందుకు దళిత బహుజనులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు రాజు, నక్కా దేవేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### లోక్‌దళ్ పార్టీ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలు

**సైఫాబాద్, జూన్ 2 ప్రభాతవార్త:** అమరుల త్యాగాలను మరువకుండా వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవాలను పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆంజనేయులు, రాములు, యాదగిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతికి సర్వ మతాలు కృషి చేయాలి

**సైఫాబాద్, జూన్ 2 ప్రభాతవార్త:** ప్రపంచ శాంతికి సర్వ మతాలు కృషి చేయాలని, శాంతి ద్వారాను అభివృద్ధి సాధ్యమవుతుందని, అహమ్మదీయ ముస్లిం కమ్యూనిటి మహిళా విభాగం పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్‌లో 'నవ సమాజ నిర్మాణంలో మహిళల కీలక పాత్ర' అనే అంశంపై జరిగిన సదస్సులో సర్వ ధర్మ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న అంతుల్ వసి సుమాయిల మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త మహిళలందరు ఒకే చోట చేరి శాంతి కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ సమావేశానికి అజీమ్ అధ్యక్షత వహించగా ప్రముఖ ఐఎఎస్ కోచ్ బాలలత, రెవరెండ్ శాంతి రాబర్ట్ నతానియేల్, ఉపేందర్ కౌర్, పాల్గొని దశ నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా మరికంటి భవానిరెడ్డి, విశ్వవైఖ, ఆశాపటేల్, వికే ఉమారాణి మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతమై విద్యా, విజ్ఞానాన్ని సాదించున్నప్పుడే సమ సమాజ నిర్మాణంలో భాగంతో పాటు శాంతి ఏర్పడుతుందన్నారు. ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ చైతన్యాన్ని నింపేందుకు ఈ సంస్థను స్థాపించడం జరిగిందని వ్యవస్థాపకులు హజ్రత్ మీర్జా గులాం అహ్మద్ తెలిపారు.

## తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ

### -కాంగ్రెస్ సీనియర్‌నేత హనుమంతరావు



జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్2, ప్రభాతవార్త:** తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ అని, సోనియాగాంధికి తెలంగాణ సమాజం పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అంబర్‌పేటలోని ఆయన నివాసంలో జాతీయ జెండా ఆవిష్కరించారు.కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్, జూన్ 2 ప్రభాతవార్త**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్దివేడుకలు కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ వెంకటేశ్వనగర్‌లోని బచ్‌పన్ హైస్కూల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ వేడుకలలో పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు.బచ్‌పన్ స్కూల్ చైర్మెన్ టి.కోటిరెడ్డి ఈ వేడుకలలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు.ఎంతోమంది ధన, మాన, ప్రాణ త్యాగాల ఫలితంగానే తెలంగాణ ఆవిర్భావం జరిగిందన్నారు.తెలంగాణ ఏర్పడ్డ దశాబ్దకాలంలో అన్నిరంగాలలో అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అమలుపరిచినట్లు గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక గీతాపాలన చేసి అమరులకు నివాళులు అర్పించారు.

## అమరువీరుల త్యాగాలు మరవలేనివి

### -డిప్యూటి కమిషనర్ రవి కుమార్



**అత్తాపూర్ జూన్2,ప్రభాతవార్త :** అమరువీరుల త్యాగాలు మరవలేనివని రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి డిప్యూటి కమిషనర్ రవి కుమార్ పేర్కొన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో డిప్యూటి కమిషనర్ రవి కుమార్,జిహెచ్ఎంసి అధికారులు ,సిబ్బందితో కలిసి జెండాను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పాటులో అమవీరుల పోరాటం ఎప్పటికి తెలంగాణ ప్రజల్లో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా తెలంగాణ భవనంలో బిఆర్ఎస్ అధినేత మాజీ సిఎం కెసిఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త


కొమురవెల్లి ఆలయంవద్ద జెండాను అవిష్కరిస్తున్న ఈవో


చిన్నకోడూరులో కాంగ్రెస్ నాయకులు...


హుస్నాబాద్‌లో మున్సిపల్ చైర్పర్సన్...


కుకునూరుపల్లి పిహెచ్‌సిలో జెండాను ఎగురవేసిన దృశ్యం


తీగుల్‌లో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం


పాములపర్తిలో కాంగ్రెస్ నాయకులు...


దుబ్బాకలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం


వేలూరు జెడిపిహెచ్ఎస్ పాఠశాలలో...


వర్గల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

**సిద్దిపేట రూరల్/చిన్నకోడూరు/కొమురవెల్లి/మిరుదొడ్డి/నంగునూర్, జూన్ 2, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లాలో ఆదివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఊరురా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాలను అవిష్కరించి గౌరవ వందనం చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ రోజా శర్మ ఆధ్వర్యంలో తెలంగాణ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ జెండాను అవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మంజుల జాతీయ జెండాను అవిష్కరించారు.

**కొమురవెల్లిలో...**

మండల పరిధిలోని అయా గ్రామాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను అదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గ్రామ పంచాయతీల వద్ద శ్రీమల్లికార్జున స్వామి దేవాలయ కార్యాలయం, తహశీల్దార్, ఎంపిడిఓ, పోలీసుస్టేషన్, ప్రభుత్వ పాఠశాలలతోపాటు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను అవి ష్కరించారు. గ్రామపంచాయతీలవద్ద ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, కొమురవెల్లి దేవాలయ కార్యాలయంలో ఈవో బాలాజీ, తహశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ కార్యాలం ఎదుట ఎంపిపి తలారి కీర్తన తదితరులు జాతీయ జెండాలను అవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సిద్దప్ప, ఎంపిటిసిలు, తాజా మాజీ సర్పంచ్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**

చిన్నకోడూరు మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దశాబ్ది ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ పాల్గొని జాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అత్మరాములు, ప్రవీణ్, పర్శరాం, రాజేష్, ప్రశాంత్, పవన్, జయంత్, గణేష్, జగన్, స్వామి, నాగరాజు, సాగర్, వెంకట్, మల్లేశం, రాజు, సంపత్, రాజు, చందు, రాజు, రాములు, గణేష్, బాలరాజు, సలీం తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేట సీపీఐ కార్యాలయంలో...**

సిద్దిపేటలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ జాతీయ జెండాను అవిష్కరించారు. ఎంతో మంది అమరవీరుల పోరాటం, త్యాగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమన్నారు. కార్య క్రమంలో పార్టీ నాయకులు లక్ష్మణ్, శంకర్, జనార్ధన్, మల్లేశం, చంద్రం, ప్రసన్నకుమార్, కనకయ్య, రాజు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...**

తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది సంబురాలను జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయ కులు దరిపల్లి చంద్రం, సొప్పదండి చంద్రశేఖర్, గాదగోని చక్రధర్‌గౌడ్, ముద్దం లక్ష్మీ, గంప మహేందర్‌రావు, మంద పాండు, కనకరాజు, బొమ్మల యాదగిరి పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ అధ్వర్యంలో...**

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని రంగధాంపల్లి చౌరస్తా రాజీవ్ రహదారిపై గల అమరవీరుల స్థూపానికి పూలమాలలువేసి పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, మచ్చ వేణు గోపాల్‌రెడ్డి, మేర సత్తయ్య, నాగిరెడ్డి, వంగ తిరుమల్‌రెడ్డి, ఐలయ్య, కాటం శోభరాఘురామ్, రాజనర్సు పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో...**

తెలంగాణ రాష్ట్ర అవిర్భావ వేడుకలను మండల పరిధిలోని అయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీల వద్ద జాతీయ జెండాలను అవిష్కరించారు. ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఎంపిపి గజ్జల సాయిలు, తహ సీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ గోవర్ధన్, వ్యవ సాయ కార్యాలయం ఎదుట ఓవో మల్లేశం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ శమెం సుల్తానా, పిఎసిఎస్ వద్ద చైర్మన్ లింగాల రాజా లింగరెడ్డి, గ్రామ పంచాయతీ వద్ద కార్యదర్శి ఫాహీం, పాత బస్టాండులో కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో మండల అధ్యక్షులు మద్దెల రాజేశం, కొత్తబస్టాండు అవరణలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ధర్మారం బాబు జాతీయ జెండాలను అవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి లక్ష్మీలింగం, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**నంగునూర్‌లో...**

మండల కేంద్రమైన నంగునూర్‌తోపాటు పాలమాకుల, ముండ్రాయి, రాజగోపాల్‌పేట, నర్మెట తదితర గ్రామాల లో అదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిపి జాప అరుణదేవి, ఐకెపి కార్యాలయం వద్ద మండల సమైక్య అధ్యక్షురాలు పంగ భాగ్య లక్ష్మీ, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ అనిల్ కుమార్, తెలంగాణ తల్లి విగ్రహంవద్ద బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంగౌడ్ జాతీయ జెండాలను అవిష్కరించారు. అయా కార్యక్రమాలలో ఎంపిడిఓ వేణుగోపాల్, ఏపీఎం పంగ లింగం, పార్టీ నాయ కులు జాప శ్రీకాంత్‌రెడ్డి, రాగుల సారయ్య, పిఎసిఎస్ చైర్మన్‌లు కోల రమేష్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, వెంకటరెడ్డి, సీసీలు మల్లేశం, సాయిలు, సిబ్బంది బాలరాజు, ముజామ్మిల్ పాల్గొన్నారు.

**హుస్నాబాద్ నియోజకర్గ పరిధిలో...**

**హుస్నాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగింది. హుస్నాబాద్ సమీకృత భవన సముదాయంలో ఆర్డీవో రాంమూర్తి, తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్థార్ రవీందర్‌రెడ్డి, పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లకావత్ మానససుభాష్, ఎసిపి కార్యాలయంలో ఎసిపి వాసాల సతీష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సిఐ శ్రీనివాస్, ఎంవిఐ కార్యాలయంలో మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కొండల్‌రావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ తోట మహేష్, సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ రమేష్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ నిఖిత, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు గంగం మధన్‌మోహన్‌రెడ్డి, బిజెపి కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, సిపిఐ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర సమితిసభ్యులు గడిపె మల్లేష్, టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జీ బత్తుల శ్రీనివాస్ జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**మర్కుక్ మండలంలో...**

**మర్కుక్, జూన్ 2 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మర్కుక్ మండల వ్యాప్తంగా ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మర్కుక్ ఎంపిడిఓకార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, వివిధ ప్రభుత్వకార్యాలయాల ఎదుట జాతీయ జెండాను ఎగురవేసి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని పాములపర్తిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావవేడుకలు నిర్వహించారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పలు గ్రామాల్లో జెండాలను ఎగురవేసి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల తో పాటు అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

**సరస్వతి శిశుమందిర్‌లో...**

**గజ్వేల్, జూన్ 2 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు హరిణా పవన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ప్రబంధకారిణి సభ్యుడు డాక్టర్ నరేష్‌బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భారతీయ జనతా పార్టీ పోషించిన పాత్ర అద్వితీయమని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా సమరసత వేదిక గజ్వేల్ కన్వీనర్ కాసమైన సందీప్ పాఠశాలలోని 30 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ మంద సాయి నాథ్‌రెడ్డి, డాక్టర్ మీల శ్రీధర్, సంజయ్‌కుమార్, కామా రెడ్డి సరస్వతి శిశుమందిర్ పాఠశాల కమిటీ సలహాదారు సిరిగాద శంకర్, ఎల్ఐసి గజ్వేల్ బ్రాంచి మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఎర్రవాడ అరవింద్, రంగాచారి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

**దుబ్బాకలో...**

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రాగణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ చేరుకు శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామిగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం తెలంగాణా ఇచ్చిన సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేక చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొంగరి రవి, మున్సిపల్ అధ్యక్షుడు ఏసురెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీధర్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**తహసీల్దార్ కార్యాలయంలో...**

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణరాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా దుబ్బాక పట్టణంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అలాగే అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలో తహసీల్దారర్ కార్యాలయంలో తహశీల్దార్ జయంత్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటుగా కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

**కొండపాక, కుకునూరుపల్లి మండలంలో...**

**కొండపాక, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను అదివారం కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో ఘనంగా నిర్వహించారు. కొండపాక ఐకెపి భవనం ముందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లిరగరావు అధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవం జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలో బస్‌సాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను, కాంగ్రెస్‌జెండాను ఎగురవేశారు. జెండాల వద్ద ప్రొ.జయశంకర్ చిత్రపటాలనుపెట్టి పూలమాలు వేశారు. తెలంగాణ అమరవీరులకు జోహర్లు అర్పించారు.

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో...**

బిఆర్ఎస్ పారీ ఆధ్వర్యంలో మండలాల పరిధిలోని లకుడారం, మేదినిపూర్, మాత్‌పల్లి, బొబ్బాయిపల్లి, మంగోల్, వెలికట్ట, అంకిరెడ్డిపల్లి, మర్పడ్గ, సిర్సనగండ్ల, బందారం, విశ్వానాథ్‌పల్లి, దుద్దెడ, తిమ్మారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో బిఆర్ఎస్‌పార్టీ జెండాలను గ్రామ అధ్యక్షులు ఆవిష్కరించారు. జెండాల వద్ద తెలంగాణ సిద్దాంతకర్త ప్రొపెసర్ జయశంకర్ చిత్రపటాలను పెట్టి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా అమరవీరులను స్మరించుకొని జోహర్లు అర్పించారు. రెండు మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని అవిర్భావ దినోత్సవం నిర్వహించారు.

**ప్రొ. జయశంకర్‌ను అవమానించిన వైద్యురాలు**

**మండి పడిన ప్రజలు**

**కొండపాక, జూన్ 2, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి పిహెచ్‌సిలో అదివారం జాతీయ జెండా వద్ద తెలంగాణ అవిర్భావ దినోత్సవం రోజు మహత్మగాంధీ ఫోటోపెట్టి పూల మాలలు వేశారు. వైద్యురాలు వేధావి వర్గానికి చెందిన ఒక డాక్టర్ తెలంగాణ అవిర్భావం రోజు తెలంగాణ వ్యూహకర్త ప్రొపెసర్ జయశంకర్ ఫోటో పెట్టకుండా ఆయనను అవమానించిందని అక్కడికి వచ్చిన పలువురు డాక్టర్ పార్‌హిన్‌పై మండిపడ్డారు, చదువుకున్న వ్యక్తికే ఏ ఫోటో పెట్టాలో తెలవకపోవడం బాధకరమన్నారు. తెలంగాణ సాధించడానికి తన ప్రాణాలను పణంగా పెట్టిన జయశంకర్ గురించి తెలియని వారు తెలంగాణలో ఎవరూ ఉండరనీ, అలాంటిది పై చదువులు చదువుకున్న వ్యక్తి బాధ్యతయుతమైన వృత్తిలో ఉండి ఇలా చేయడం సరికాదన్నారు. పిహెచ్‌సిలో ప్రొపెసర్ జయశంకర్ ఫోటో ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగానే మహత్మ గాంధీ ఫోటోను పెట్టడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏ సందర్భంలో ఏ ఫోటోనువాడాలో తెలియకపోవడం విచారకరమన్నారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో ఎక్కడా పునరావృతం కాకుండా తెలంగాణ అవిర్భావం రోజు తప్పకుండా ప్రొపెసర్ జయశంకర్ లేదా అమరవీరులు ఫోటోలుమాత్రమే జెండా అవిష్కరణ సమయంలో పెట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కుకునూరుపల్లి పిహెచ్‌సి వైద్యురాలిపై జిల్లా వైద్యధికారి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

**జగదేవ్‌పూర్ మండలంలో...**

**జగదేవ్‌పూర్, జూన్ 2 (ప్రభాతవార్త):** మండల కేంద్రంతో పాటు చాట్లపల్లి, తీగుల్, బిజివెంకటాపూర్, గొల్లపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపిపి బాలేషంగౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కృష్ణమోహన్‌రావు, పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్ఐ చంద్రమోహన్, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏఓ వసంతరావులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసి కవిత, ఎంపిడిఓ బి.యాదగిరి, ఎంపిఓ శ్రీనివాస్‌వర్మ, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, తీగుల్ తాజా మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాష్‌రావు, చాట్లపల్లి తాజా మాజీ సర్పంచ్ రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కావ్య దర్గయ్య, కాంగ్రెస్ నాయకులు నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది మదార్, ఆంజనేయులు, అనిత, వివిధ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**వేలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో...**

**వర్గల్, జూన్ 2 (ప్రభాతవార్త):** వర్గల్ మండలంలోని వేలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణసౌజన్య జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కృష్ణసౌజన్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. అనంతరం 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాన్ని సాధించిన విద్యార్థులు మల్లేష్‌యాదవ్, అఖిల్‌లకు పాఠశాల సోషల్ ఉపాధ్యాయురాలు చొప్పదండి రాధ రూ.1500, రూ.వెయ్యి అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

వర్గల్, జూన్ 2 (ప్రభాతవార్త): వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు అట్ల సందీప్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి మోహన్, నాయకులు గణేష్, జగన్, నర్సారెడ్డి, రామచంద్రం, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, గజ్వేల్ ప్రవీణ్, ఇర్రి బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలను లెక్కచేయకుండా రాష్ట్రాన్ని తెచ్చిన ఘనత కెసిఆర్‌దే : వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, జూన్ 2 (ప్రభాతవార్త):** తెలంగాణ స్వరాష్ట్రం కోసం ప్రాణాలను పక్కనబెట్టి ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించిపెట్టిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుదే అని అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రఏర్పాటుకు ఎంతో శ్రమకోర్చి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని, అందులో భాగంగా మిలియన్ మార్చ్, ఆమరణ నిరాహార దీక్ష, రాష్ట్ర వ్యాప్తంగా వంటావార్పు, సకల జనుల సమ్మె లాంటి ఎన్నో ఉద్యమాలు చేపట్టి రాష్ట్రాన్ని సాధించిపెట్టి పది సంవత్సరాలలో బంగారు తెలంగాణ దిశగా తీసుకెళ్ళారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమరవీరుల కుటుంబాలకు సముచిత స్థానం కల్పించారన్నారు. కేంద్ర ప్రభుత్వాలు ఎంతో మంది తెలంగాణ వాదులను పొట్టన పెట్టుకున్నారని, ఉద్యమ కెరటంలో నిప్పు కెరటంలా కెసిఆర్ ఒక్కడే తెలంగాణ ఉద్యమానికి ప్రాణంపోసి లక్షలాది మందితో ఉద్యమాలు చేపట్టి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప మహనీయుడన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతి పల్లెలో, ప్రతి పట్టణంలో, వార్డుల్లో అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుతున్నట్లు తెలిపారు. రైతులు ఎరువులు, విత్తనాలు లేక రోడ్డెక్కిన పరిస్థితి రాష్ట్రంలో మనం చూస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ నాయకుల మధ్య కుమ్ములాట తప్ప పరిపాలన గాడితప్పిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, జెడ్పిటిసి పంగ మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, యువజన విభాగం అధ్యక్షుడు గడియారం స్వామిచారి, పిఎసిఎస్ చైర్మన్ జేజల వెంకటేశం గౌడ్, కౌన్సిలర్లు, ఆర్‌అండ్ఆర్ కాలనీ నాయకులు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ప్రతాప్‌రెడ్డి


శ్రీనివాస్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, నర్సా రెడ్డి

## గుండెపోటుతో ఊడెం నారాయణరెడ్డి మృతి

**గజ్వేల్, జూన్ 2 (ప్రభాతవార్త):** ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఊడెం శ్రీనివాస్‌రెడ్డి తండ్రి ఊడెం నారాయణరెడ్డి గుండెపోటుతో శనివారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఊడెం శ్రీనివాస్‌రెడ్డి సమీప బంధువు అయిన నర్సారెడ్డి మాజీ శాసన సభ్యుడు మదన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌తో పాటు స్థానిక కౌన్సిలర్లు ఆదివారం నారాయణరెడ్డి భౌతికఖాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కాగా మాజీ ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, నర్సారెడ్డిలు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## పైరవీలకే పదవులు దక్కాయ్ : అందెల శ్రీరాములు

**మహేశ్వరం, జూన్ 2 ప్రభాతవార్త :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులలకంటే పైరవీలకే పదవులు దక్కాయని, తెలంగాణ సమగ్రాభివృద్ధి బిజెపితోనే సాధ్యమని ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములుయాదవ్ అన్నారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీనగర్ కాలనీలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ ఉద్యమకారులను, మేధావులను, సాహితివేత్తలను, విద్యార్థులను అణచివేసిందన్నారు. విద్యార్థి లోకాన్ని అణచివేసిన నాటి హోంమంత్రి సబితాఇంద్రారెడ్డికి బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి పదవి కల్పించారన్నారు. 1969 నుండి 2014 వరకు వేలాది మందిని బలిగొన్న కాంగ్రెస్ పార్టీకి ఉద్యమం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. పార్లమెంట్‌లో సుష్మాస్వరాజ్ తెలంగాణ సాధన కోసం రాజీలేని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, నడికుడి యాదగిరి, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, రామకృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్న మునిగడప పాఠశాల పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జగదేవ్‌పూర్, జూన్ 2 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1992-93 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తిచేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయుడు వెంకట్రాములు మాట్లాడుతూ తాము విద్యాబుద్దులు నేర్పిన విద్యార్థులు నేడు వివిధ రంగాలలో రాణించడం ఎంతో గర్వంగా ఉందని, ఉపాధ్యాయుల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని మునిగడప ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో 10వ తరగతి విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకొని పాఠశాలలో చేసిన గత స్మృతులను గుర్తుచేసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.

## ఘనంగా మల్లన్న బోనాలు

**చేవెళ్ల, జూన్ 2 ప్రభాతవార్త :** మండలంలోని ముడిమ్యాల గ్రామంలో మల్లన్న బోనాలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో తరలివచ్చి మల్లన్న స్వామి సమేత అమ్మవార్లకు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఊరేగింపులో శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు అకట్టుకున్నాయి. ఈ మల్లన్న బోనాల్లో డిసిసి మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి పాల్గొని మల్లన్నస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ మల్లన్న బోనాల్లో ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ

**మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**

**గజ్వేల్, జూన్ 2 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ అని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరా పార్కు చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేంద్రంలో సోనియాగాంధీ కీలక పాత్ర పోషించి రాష్ట్రాన్ని ప్రసాదించారని, తెలంగాణ ప్రజలు ఎవరూ సోనియాగాంధీని మరిచిపోరన్నారు. గత ప్రభుత్వంలో అమరవీరుల కుటుంబాలను, తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యమకారులను గుర్తించి మేనిఫెస్టోలో పెట్టారని, ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు 250 గజాల ప్లాట్లు కేటాయిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని, గత ప్రభుత్వం చేసిన అవినీతి వారి పతనానికి కారణమైందన్నారు. కార్యక్రమంలో మాజీ హౌజింగ్ కార్పోరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్య దర్శి నక్క రాములు గౌడ్, సర్దార్‌ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు అజ్గర్, మతీన్, రమేష్‌గౌడ్, జహీర్, నక్క రేగొండ, గోపాల్‌రావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**సిద్దిపేట అర్బన్, జూన్ 2, ప్రభాతవార్త:** సిద్దిపేట పట్టణంలోని ప్రైవేటు అసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలరాజుకు అత్యవసర పరిస్థితుల్లో బొజ్జ రవికుమార్, శేఖర్ రక్తదానం చేశారు. రక్తదానం ప్రాణాదానంతో సమానమని వాసవీక్లబ్ నాయకులు పుల్లూరు శ్రీనివాస్ అన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడానికి యువకులు, ఆరోగ్యవంతులు ముందుకు రావాలన్నారు. రక్తదానం చేసిన రవికుమార్, శేఖర్‌లను అభినందించారు.

## బాల్యవివాహం నిలిపివేత

**ధారూర్, జూన్ 2, ప్రభాతవార్త:** బాల్య వివాహాన్ని నిలిపివేసిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధారూర్ పోలీస్‌స్టేషన్ గ్రామ సమీపంలోని మెథడిస్టు క్రిష్టియన్ జాతర దగ్గర కర్ణాటక రాష్ట్ర బీదర్ జిల్లా కంతానా గ్రామానికి చెందిన సురేష్ దేవిల కూతురు బాలికకు వారి బంధువుల అబ్బాయికి వివాహం చేయాలని ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం వచ్చింది. దీంతో చైల్డ్ లైన్ అధికారులు పోలీసులు అక్కడికి చేరుకుని వారి వద్ద ఉన్న వివరాలను సేకరించగా వారు మైనర్లుగా గుర్తించారు. వారిని చైల్డ్ లైన్ వారికి అప్ప గించడం జరిగిందని ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.



సివిల్ కోర్టులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న న్యాయమూర్తి అనిత

## అంబరాన్నంటిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**నర్సాపూర్, జూన్ 2, ప్రభాతవార్త :** నర్సాపూర్ మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సంబరాలను అంబరాన్నంటాయి. ఆదివారంఅంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సాపూర్‌పట్టణంతో పాటు గ్రామాల్లో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. నర్సాపూర్ పట్టణంలోని జూనియర్ సివిల్‌కోర్టులో జడ్జిన్యాయమూర్తి కె.అనిత, ఆర్డీవో కార్యాలయం ముందు ఆర్డీవో జగన్నాథ్‌రెడ్డి, తహశీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ కమలాద్రి, ఎంపిడివో కార్యాలయం ముందు ఎంపిపి జ్యోతి సురేష్‌నాయక్, మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, పోలీస్ స్టేషన్‌లో సిఐ జాన్‌రెడ్డి, పంచాయతీ రాజ్ కార్యాలయంలో డీఈ రాధిక లక్ష్మి,పిఎసిఎస్ కార్యాలయం ముందు పిఎసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, కాంగ్రెస్ కార్యాలయం ముందు కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డిలు జాతీయ జెండాలను ఎగుర వేశారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగుర వేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను వేగవంతం చేయాలి

**-ఎంపిడివో రఫీక్ ఉన్నీసా**



పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో రఫీక్ ఉన్నీసా

**పెద్దశంకరంపేట, జూన్ 2 ప్రభాతవార్త:** మండలపరిధిలోని అన్ని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో రఫీక్ ఉన్నీసా పేర్కొన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటలోని బుర్జుల గల్లి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కొనసాగుతున్న పనుల గురించి ప్రధానోపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంకటరాములు, ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, స్థానికుల నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు పట్ల హర్షం



మాట్లాడుతున్న ఎంపిపి జంగం శ్రీనివాస్

**పెద్దశంకరంపేట, జూన్ 2 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గం ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్‌రెడ్డి గెలుపొందడంపై ఎంపీపీ జంగం శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థిపై 111 ఓట్లతో గెలుపొందడం సంతోషకరమని, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందని, ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జంగం రాఘవులు, మాజీ సర్పంచి గజవాడ నర్సింలు, నాయకులు యాకుబ్, పండరి, వెంకయ్య తదితరులు ఉన్నారు.

## మొయినాబాద్‌లో ఉచిత వైద్య శిబిరం

**మొయినాబాద్, జూన్ 2, ప్రభాతవార్త :**

ఫెర్వ్యా మెథోడిస్ట్ చర్చ్ ప్రాంగణంలో మేధా హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ పవన్ కుమా ర్ ఆధ్వర్యంలో సంఘ కాపరి డిఎస్ పిట్ట విజయ రావు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా డిఎస్ రెవరెండ్ పిట్ట విజయరావు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఎంతో మంది అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్స్ మరియు బిపి హెచ్చుతగ్గులు షుగర్ హెచ్చు తగ్గులు జరిగి ఆకస్మికంగా మరణించినట్లు ఎన్నో సంఘ టనలు చూస్తున్నాము వాటిని దృష్టిలో ఉంచుకుని సంఘంలో దాదాపు 1000 మందికిపైగా సంగతులు ఉంటా యని మా మనవిని ఆలకించి డాక్టర్ పవన్‌కుమార్ ఆధ్వ ర్యంలో మేధా హాస్పిటల్ తరపున ఆదివారం మండల కేంద్రంలో ఉచిత వైద్య ఆరోగ్య సేవా కేంద్రాన్ని నిర్వహించారు. ఖరీదైన మందులను కూడా ప్రతి ఒక్కరికి ఉచితంగాను పంపిణీ చేస్తున్నామని ఇది ఎంతో గొప్ప అవకాశమని ప్రతి ఒక్కరూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాల్లో పాల్గొని సమస్యలు తెలుసు కోవడం ద్వారా ఎంతో మంది పేదలకు మంచి జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజర్స్ సంఘం పెద్దలు సునీల్ సంజయ్ షాబాద్ ప్రవీణ్ సుభాష్ పూసల పరమేష్ షాబాద్ రాజు పెర్వ్ మెథడిస్ట్ ఎంవై ఎఫ్ యూత్ తదితరులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ముగిసిన ఒకేషనల్ బైబిల్ క్యాంపు

**మొయినాబాద్, జూన్ 2, ప్రభాతవార్త ః** చిన్నపల్లలను సన్మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులదేనని మెథడిస్ట్ జిల్లా అధికారి రెవరెండ్ పి విజయరావు అన్నారు. మండలంలోనొ సురంగల్ గ్రామ మెథొడిస్ట్ సంఘంలో గత వారం రోజుల నుంచి విబిఎస్ ఒకేషనల్ బైబిల్ స్కూల్ చిన్నప్లిలలకు ఒక వారం రోజుల క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ క్యాపులో సండే స్కూల్ చిల్డ్రన్స్‌కి వాక్య బోధనలతో పాటు చిన్నతనం నుంచే వారికి మంచి మార్గం పెద్దలతో నడవడిక తోటి వారితో ఎలా మెలగాలి తల్లిదండ్రులతో ఎలా ఒదిగి ఉండాలనే బోధన లు సంఘం కాపరి డాని ధర్మరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా హాజరైన విజయరావు మాట్లాడుతూ పిల్లలను మాంచి మార్గంలో నడిపించాలంటే వాళ్ళ చిన్నతనంలో ఉన్నప్పుడే వారికి మంచి మార్గం చెడు మార్గం గురించి నేర్పాలని వారు ఎదుగుతున్నప్పుడు తల్లిదండ్రులతో ఒదిగి ఉండే విధానం దొంగిలించకూడదు అబద్దాలు ఆడకూడదు వారిఉ చిన్నతనంలో చదువు పట్ల శ్రద్ధ వహించాలని వారి బోధనలు చేశారు. అనంతరం గడ్డం వెంకట్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ నాయకులు విబిఎస్ చిల్డ్రన్స్ కు అన్నదాన కార్యక్ర మం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో సంఘం పెద్దలు సంఘం కాపరి సురంగల్ మెథడిస్ట్ సంఘ కమిటీ సండే స్కూల్ పిల్లలు వారి తల్లిదం డ్రులు తిమ్మగల శేఖర్ లక్ష్మి యవకులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు పాడి ఆవు మృతి

**తలకొండపల్లి, జూన్ 2, ప్రభాతవార్త:** మండలంలోని చంద్రధన గ్రామంలో ఆదివారం ముసలి శేఖర్‌కు చెందిన పాడిఆవు పిడుగుపాటుకు గురై మృతి చెందింది. ఆవు విలువ లక్ష రూపాయ ల వరకు ఉంటుందని రైతు శేఖర్ తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆదుకో వాలని రైతు కోరారు.



రాజారాంతండాలో జండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ



క్రిష్టాపూర్ ప్రాథమిక పాఠశాలలో...



కొల్చారంలో జెండాను ఆవిష్కరిస్తున్న మల్లేశంగౌడ్



నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆర్డీవో...



టేక్మాల్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న అధికారులు



జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట...




చిన్నశంకరంపేటలో అమరవీరుల స్థూపం వద్ద...



రామాయంపేటలో మున్సిపల్ చైర్మన్...

# వాడవాడలా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**కంగ్టి, జూన్ 2 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ రాజారాం తండాలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీఓ సత్తయ్య జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితో తెలంగాణ స్వాతంత్యం ఏర్పడి పది సంవత్సరాలైందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు రాథోడ్, తాజా మాజీ సర్పంచ్ పల్లవి పరశురామ్ రాథోడ్, మాజీ ఎంపీటీసీ సాలిబాయి గంగారాం, దుమనాయక్, బన్సీలాల్, బాబు, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

**కల్హేర్‌లో...**

**కల్హేర్, జూన్ 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని క్రిష్టాపూర్ గ్రామ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగంగా అమరవీరుల త్యాగాలను, విద్యార్థుల పోరాటాలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రాంమోహన్, సుదర్శన్, ఉపాధ్యాయులు తుకారాం, వెంకట్‌ఆరం, శ్రీనివాస్‌రెడ్డి గణపతి, రాములు, నవీన్‌రెడ్డి,యమున, దీరజ, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

**అమీన్‌పూర్‌లో...**

**అమీన్‌పూర్, జూన్2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాల పాటు సుధీర్ఘ పోరాటం చేసిన అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహాగౌడ్, కమీషనర్ జ్యోతిరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**కొల్చారం మండలంలో...**

**కొల్చారం, జూన్2 ప్రభాతవార్త:** అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్ అన్నారు. ఆదివారం కొల్చారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నర్సాపూర్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాలను పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్‌రెడ్డి, ట్రెజరర్ మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెల్లి అనిల్ కుమార్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ అక్రం, పీఏసీఎస్ చైర్మన్ మంద నాగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గజబోయిన అశోక్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బాల్‌రాజ్, పైతర భూమేష్, ప్రభాకర్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

**నారాయణఖేడ్ మండలంలో...**

**నారాయణఖేడ్, జూన్2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ఆదివారం నారాయణఖేడ్ పట్టణంతో పాటు నారాయణఖేడ్ మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కళాశాలల్లో జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద అశోక్ చక్రవర్తి, కోర్టులో జడ్జీ, మున్సిపాల్ కార్యాలయంవద్ద మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌స్వరూప్ శెట్కార్,డీఎస్పీ కార్యాలయం వద్ద వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలవద్ద ప్రిన్సిపాల్ కళింగ కృష్ణకుమార్, మైనార్టీ గురుకుల పాఠశాల యందు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖాదర్, బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ మంజూల, బీసీ గురుకుల పాఠశాలలో లక్ష్మన్ గౌడ్, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఒ, ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. కాగా ఇందిరా చౌక్ వద్ద డీసీసీ జనరల్ సెక్రటరీ పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు భోజిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌స్వరూప్ శెట్కార్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్‌సేట్ కౌన్సిలర్లు వివేకానంద, రామకృష్ణ, నర్సింలు, రాజేష్‌చౌహన్, మజీద్, కాంగ్రెస్ పార్టీనాయకులు పండరి రెడ్డి, తాయర్ అలీ, ముంతాజ్, శంకర్ ముదిరాజ్, జీవుల నాయక్, శెట్టి శంకర్, చంద్రశేఖర్, నర్సింలు, రాజు సేట్, కిషన్‌నాయక్, రషీద్, మేగారం, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**టేక్మాల్ మండలంలో...**

**టేక్మాల్, జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఆదివారం టేక్మాల్ మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లోనజాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఆమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రంమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షురాలు చింత స్వప్న, తహసీల్దార్ కృష్ణ, ఎంపిడిఓ రియాజోద్దిన్, ఎఓ రాంప్రసాద్, ఆయా పార్టీల నాయకులు రమేష్, వీరప్ప, సిద్దయ్య, సలీం, కిశోర్, మజర్,నవీన్‌గుప్త, సాగర్, సుధాకర్, అశోక్, రవి, సాయి, పాపయ్య పాల్గొన్నారు.

**జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో...**

**జహీరాఆద్, జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ ఉత్సవాలు ఆదివారం జహీరాబాద్ పట్టణంతో పాటు నియోజవర్గంలోని ఆయా మండలాలు, గ్రామాల్లో వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల కార్యాలయాల్లో జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయంపై ఆర్డీఓ రాజు, మున్సిపల్‌లో కమిషనర్ సత్యానారాయణ రెడ్డి, పోలీసుస్టేషన్‌లో డీఎస్పీ రామోహ్మన్‌రెడ్డి, కోర్టులో సీనియర్ సివిల్ జడ్జీ సూరి కృష్ణ, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ అధ్యక్షులు ఎస్.గిరిధర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంవద్ద ఎస్.రవీందర్, టీఎన్జీఓ కార్యాలయంపై పట్టణ అధ్యక్షులు గడ్డం జనార్థన్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై పట్టణ అధ్యక్షులు ఖండెం నర్సింలు, టిఆర్ఎస్ కార్యాలయంపై టిఆర్ఎస్ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలపై ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదతరులు పాల్గొన్నారు.

**నిజాంపేట మండలంలో...**

**నిజాంపేట (ఖేడ్) జూన్ 2 ప్రభాతవార్త:** మండలంలో దశాబ్ది ఉత్సవాలు ఘనంగా ఆదివారం జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్, ప్రభుత్వ కార్యాలయాలపై ఆయా శాఖల అధికారులు జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేటలో...**

**చిన్నశంకరంపేట, జూన్ 2, ప్రభాతవార్త:** ఎందరో మహనుబావుల త్యాగఫలం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఎమెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు.




రామాయంపేటలో పిఎసిఎస్ చైర్మన్...

ఆదివారం చిన్నశంకరంపేటలో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. తహసీల్దార్ మన్నన్ కార్యాలాయంలో జండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ భాగ్య లక్ష్మీరెడ్డి, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, అరుణ, గోపాల్‌రెడ్డి, శివకుమార్, ప్రభాకర్, నరేందర్, యాదవరావ్, మోహన్ నాయక్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేట / రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 2, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీలో తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మెన్ బాదె చంద్రం, తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రజిని, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి బిక్షపతి, ఐకెపి కార్యాలయంలో ఎపిఎం రాములుతో పాటు పట్టణంలోని అన్ని కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అంతే కాకుండా మెదక్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దేవేందర్, మేనేజర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, కౌన్సిలర్‌లు, ఎఎంసి మాజీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్‌రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాలను సందర్శించిన ఎన్నికల పరిశీలకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 2, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా పరిధిలోని కీసర మండలంలోని బోగారం హోలీమేరి కళాశాలలో ఏర్పాటు చేసిన మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ప్రియాంక శుక్లా, ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ గౌతమ్‌లు సందర్శించి పరిశీలించారు. ఆదివారం మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని హోలీమేరీ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను వారు పరిశీలించారు. మల్కాజ్‌గిరి ఎంపి పరిధిలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాలను, అదే విధంగ పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రాన్ని ఆమె కలెక్టర్, అదనపు కలెక్టర్‌తో కలిసి సందర్శించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పోలీసు భద్రత ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఎన్నికల నిబంధనలు



హోలీమేరీ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించిన ప్రియాంక శుక్లా, గౌతమ్,

పాటిస్తూ విధులు నిర్వహించాలని కౌంటింగ్ ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నాయకత్వం తెలంగాణకు ఆవశ్యకం : ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, జూన్ 2,ప్రభాతవార్త:**

మాజీ సిఎం కేసీఆర్ నాయకత్వంలో పోరాడి సాధించుకున్న తెలంగానలో గత దశాబ్ది కాలంలో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దామని, రాబోయే రోజుల్లో రాష్ట్రానికి తిరిగి కేసీఆర్ నాయకత్వాం ఆవశ్యకత ఎంతో ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసీ కార్యాలయం, మార్కెట్ కమిటీ కార్యాలయం, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండావిష్కరణల కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. అనంతరం పట్టణంలోని అమరవీరుల స్థూపానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలను ఏకతాటిపై నిలిపి, స్వరాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపారని అన్నారు. ఇందుకు అనుగుణంగా పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రతి కుటుంబానికి ఆర్థిక స్వావలంబనను అందిండం జరిగిందని తెలిపారు. విద్యా, వైద్య రంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టి, పేదవాడికి కార్పోరేట్ వైద్యం అందించడంతో పాటు, ప్రతి విద్యార్థికి ఉచితంగా కేజి నుండి



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పీజి వరకు విద్యను అందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందించిన హామిలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అవీనితి అరాచాకాలను ప్రశ్నించే గోంతుకలను అనగదొక్కుతూ అరాచక పాలన కోనసాగిస్తుందని విమర్శించారు. ప్రజల నుండి వ్యతిరేకత మొదలైందని, ఇందుకు ఉదాహరణ మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితమే అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, కార్పోరేటర్ మెట్టు కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, గూడెం మధుసుధన్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## సత్తాచాటిన ఇబ్రహీంపట్నం యువతి

**ఆదిభట్ల జూన్2,ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని బిర్లా మందిర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడిన డాన్స్ ఛాంపియన్ 2024 గాను ఇబ్రహీంపట్నంకి చెందిన యువతి సత్తా చాటింది. బిర్లా మందిర్ భాస్కర్ ఆడిటోరియంలో జరిగిన రాష్ట్రస్థాయి డాన్స్ ఛాంపియన్ 2024 పోటీలో ఇబ్రహీంపట్నంకి చెందిన భువనేశ్వరి దేవి రెండో బహుమతి సాధించింది. ఈ నృత్య పోటీలో దాదాపు 50 మంది పాల్గొన్నారు. ఈ పోటీలో క్లాసికల్ వెస్టన్ ఫోక్ తదితర విభాగాలలో పోటీ నిర్వహించారు. ఈ విజయం పట్ల భువనేశ్వర్ దేవి అమ్మ నాన్నల ఆనం దాలకు అవదులు లేదు. ఇలాగే ముందు ముందు మరిన్ని బహు మతులు సాధించాలని ఆనందం పంచుకున్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయానికి మొదటి జీతం అందజేత

**యాచారం జూన్2,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి జ్ఞాన సరస్వతి ఆలయం విద్యార్థులకు నిరుద్యోగులకు కోరిన మొక్కలు తీర్చే దేవతగా ప్రసిద్ధిగాంచింది. ఆదివారం గ్రామానికి చెందిన కొండూరు అంజయ్య గుప్తా కుమార్తె వర్షినికి ఇన్లలోన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో స్వాఫ్టవేర్ ఉద్యోగం సంపాదించినందుకు మొదటి జీతం 41745 రూపాయలు మొక్కు చెల్లించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో పండగ వాతా వరణం నెలకొంది. వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తాం : ఇన్‌స్పెక్టర్ లక్ష్మారెడ్డి

**చేవెళ్ల, జూన్ 2 ప్రభాతవార్త :** రైతులకు నకిలీ విత్తనాలను అమ్మితే పిడియాక్ట్ నమెదు చేస్తామని ఇన్ స్పెక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్లలోని రైతువేదికలో డీలర్లు, రైతులతో విత్తనాలు,ఎరువులు, పురుగు మందు అమ్మకాలు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొన్న ప్రతి వస్తువులకు రశీదు ఇవ్వాలని తెలిపారు. ప్యాకింగ్ చేయకుండా లూస్ విత్తనాలు ఆమ్మకూడదని సూచించారు. అనుమతి పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే విక్రయించాలన్నారు. ఎవరైన దుకాణాదారులు అధిక ధరలకు విత్తనాలను విక్రయిస్తే వ్యవసాయశాఖ అధికారులకు తెలియజేయా లన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి తులసి,ఏఈవోలు రమే ష్, స్వాతి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ రథసారథిని సన్మానించిన ఎమ్మెల్యే

**నందిగామ,జూన్ 02, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ రథసారథి పోరాట యోధుడు మేక గూడ తాజా మాజీ సర్పంచ్ చింతలపల్లి పాండురంగారెడ్డిని ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసు దర్‌రెడ్డిలు శాలువాలతో సన్మానించి మెమోంటోను అందజేసి అభినందించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**తలకొండపల్లి, జూన్ 2, ప్రభాతవార్త** మండల కేంద్రంలో తిరుమని శివరాజు గౌడ్ ఆదివారం ఉదయం మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామ గౌడ సంఘం ద్వారా తెలుసు కున్న మండల తాలుకా గౌడ సంఘం నాయకులు తాలుకా అధ్యక్షుడు చుక్క అల్లాజీ గౌడ్ ఆదేశాల మేరకు ఆ కుటుంబాన్ని పరామర్శించి 5000 వేల రూపాయలు సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల అధ్యక్షుడు బత్తుల బాలకుమార్ గౌడ్ తిరుమని విష్ణు గౌడ్ కుమార్‌గౌడ్ శివకుమార్‌గౌడ్ రవిగౌడ్ శ్రీని వాస్‌గౌడ్ నర్సింహాగౌడ్ సత్యంగౌడ్ ఈశ్వర్‌గౌడ్ నరేందర్‌గౌడ్ పాండు గౌడ్ రామచంద్రయ్యగౌడ్ మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.